క్లుప్తంగా

పోటాపోటీగా ప్రచారం

కొత్తూరు: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నాయకులు పోటాపోటీగా ప్రచారం నిర్వహించారు. మంగళవారం బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు కొత్తూరు మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో పర్యటించారు. తమ పార్టీల మెనిఫెస్టోలను ప్రజలకు పంపిణీ చేశారు. పెంజర్ల గ్రామంలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. కాగా ఆయా పార్టీలకు చెందిన పలువురు పెంజర్ల గ్రామస్తులు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జె సుదర్శన్‌గౌడ్, శ్రీను, ప్రవీణ్‌రెడ్డి, హసన్, రాజు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకులు దేవేందర్‌యాదవ్, రాఘవేందర్, వెంకటేశ్, శ్రీనివాస్ తదితరులు ప్రచారం నిర్వహించారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు

చేవెళ్ల: బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని చేవెళ్ల ఎంపీపీ ఎం. విజయలక్ష్మీ, జెడ్పీటీసీ ఎం. మాలతిలు అన్నారు. పామెన గ్రామంలో సర్పంచ్ మల్లారెడ్డి, ఎంపీటీసీ సత్యనారాయణచారి ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కాలె యాదయ్యను మరోసారి గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాతే ఎంతో అభివృద్ధి చెందిందని, గ్రామాల రూపురేకలు మారాయని గుర్తుంచుకోవాలని వారు తెలిపారు. మళ్లీ అభివృద్ధికోసం బీఆర్ఎస్‌నే ఆదరించాలన్నారు. ఎం రమణారెడ్డి, బాల్‌రాజ్, క్రిష్టారెడ్డి, వెంకటేశ్, యాదగిరి, ప్రభాకర్, తోట చంద్రశేఖర్, మోహన్‌రెడ్డి, మల్లారెడ్డి, వెంకటేశంగుప్తా, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి




ఆలస్యంగా కార్యాలయానికి వస్తున్న ఉద్యోగులు

షాద్‌నగర్‌రూరల్: ఎన్నికల నిబంధనలను పాటించాలని అధికారులు పదేపదే చెబుతుంటే షాద్‌నగర్ ఆర్డీఓ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులకు అవేమీ వర్తించనట్లు వారి తీరు ఉందని పలువురు వాపోతున్నారు. ఇక్కడి కార్యాలయంలో కింది స్థాయి ఉద్యోగులు మాత్రం విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ కార్యాలయానికి ఆలస్యంగా వస్తున్నారు. ఈ విషయంలో ఎవరు కూడా పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఎన్నికల నేపథ్యంలో షాద్‌నగర్ ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి సకాలంలో వచ్చి విధులు నిర్వహిస్తున్నారు. కానీ కింది స్థాయి అధికారులు మాత్రం ఉదయం 11గంటలు దాటినా కార్యాలయానికి రావడం లేదని సంబంధిత అధికారులు చెబుతున్నారు. కింది స్థాయి అధికారుల సమయ పాలన ఈ విధంగా ఉంటే వారి పనితీరు ఏ విధంగా ఉంటుందో అర్థమవుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా అధికారులు సమయ పాలన పాటించే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సంక్షేమ పథకాలే గెలుపునకు నాంది

సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్‌గౌడ్



షాబాద్: కుమ్మరిగూడలో ప్రచారం చేస్తున్న నక్క శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ కేతన

షాబాద్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య గెలుపునకు నాంది అని సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం కుమ్మరిగూడ, చందనవెల్లి గ్రామాల్లో సర్పంచ్‌లు కేతన, ప్రభాకర్‌రెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. కాంగ్రెస్, బీజేపీని ప్రజలు నమ్మేపరిస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో రమేశ్‌యాదవ్, వెంకట్‌రెడ్డి, పాపిరెడ్డి, అభిలాష్‌గౌడ్, రవి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

- చిలక జోస్యం చెప్పించుకున్న ఎమ్మెల్యే
- 84 గ్రామాల పరిధిలో కొత్త నగరం నిర్మాణం
- జంట జలాశయాలను పరిరక్షిస్తాం
- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



మొయినాబాద్: ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మొయినాబాద్‌రూరల్: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వం సాగుతుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం అజీజ్‌నగర్‌లో చిలుక జోస్యం చెప్పించుకున్నారు. తమ గెలుపును ఎవరూ ఆపలేరని చిలుక జోస్యం ద్వారా తెలుసుకొని నాయకులతో ముచ్చటించారు. అదే విధంగా గ్రామంలో వివిధ వృత్తులను నిర్వహిస్తున్న మహిళలతో తమకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కుట్టుమిషన్ నిర్వహిస్తున్న మహిళతో మాట్లాడారు. డ్వాక్రా మహిళల ద్వారా రుణాలు మంజూరు అవుతున్నాయా? లేదా? అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు కొత్త మాణిక్‌రెడ్డి, అనంతరెడ్డి, సర్పంచ్ సంధ్యాశ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌లో..

మొయినాబాద్: ఈ ఎన్నికల్లో తాము చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ఓటర్లను అభ్యర్థించారు. మొయినాబాద్ మండల పరిధిలోని నాగిరెడ్డిగూడలో మంగళవారం బీఆర్ఎస్ అభ్యర్థి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 111 జీవోలోని 84 గ్రామాల పరిధిలోకి వచ్చేవిధంగా కొత్త నగరం నిర్మించనున్నట్లు కాలె యాదయ్య పేర్కొన్నారు. హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జంట జలాశయాలను పరిరక్షించుకుంటూనే కొత్త నగరాన్ని అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ అధ్యాయన కమిటీ ఏర్పాటు చేశారన్నారు. ఎన్నికల తరువాత ఈ ప్రాంతంలో గణనీయమైన అభివృద్ధి జరుగుతుందన్నారు. నాగిరెడ్డిగూడ-కవ్వగూడ గ్రామాల మధ్య వంతెన నిర్మాణానికి జలమండలి అనుమతులు ఇవ్వలేదని గుర్తు చేశారు. ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలు తెలంగాణలోనే కొనసాగుతున్నాయన్నారు. పథకాలు కొనసాగాలంటే కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేయాలని కోరారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలు చెప్పే మాయ మాటలను నమ్మొద్దన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల నుంచి తనను గెలిపిస్తే కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీలకు చెందిన యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్, మాజీ జెడ్పీటీసీ కొంపల్లి అనంతరెడ్డి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న, ఏఎంసీ వైస్ చైర్మన్ రవుఫ్, మండల ఉపాధ్యక్షుడు జయవంత్, సుధాకర్ యాదవ్, సర్పంచ్‌లు బంటు లక్ష్మమ్మ, జనార్ధన్‌రెడ్డి, కుమార్, మనోజ్‌కుమార్, ఎంపీటీసీలు అర్జున్, శ్రీనివాస్, డప్పు రాజు, రవి యాదవ్, శ్రీహరి, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



అజీజ్‌నగర్‌లో మాట్లాడుతున్న కాలె యాదయ్య



మహిళను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

భారీ మెజార్టీ ఖాయం..

రాష్ట్రంలో కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వల్లే భారీ మెజార్టీ ఖాయమని ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. అజీజ్‌నగర్ ఎస్సీ కాలనీ, బాకారం ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి, గడప గడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కొత్త మాణిక్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవియాదవ్, ఎంపీపీ నక్షత్రం జేవంతు, జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్, మహిళా జిల్లా అధ్యక్షురాలు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆశీస్సులతో గెలుస్తాం

ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్‌రూరల్: ప్రజల ఆశీస్సులతో బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల నామినేషన్ దాఖలు చేసిన అనంతరం నామినేషన్ కేంద్రం వద్ద ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడారు. గత పాలకులు ప్రజా సమస్యలను గాలికొదిలేసి నియంతృత్వ పాలన చేశారని ఆరోపించారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకోసం అలుపెరగని పోరాటం చేసిన సీఎం కేసీఆర్ దశాబ్ద కాలంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని సీఎం కేసీఆర్ రూపొందించిన పథకాలు నిరుపేదలకు ఎంతగానో దోహదపడ్డాయన్నారు. నియోజకవర్గ రైతాంగానికి సాగునీరందించేందుకు త్వరలోనే లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, వంకాయల నారాయణరెడ్డి, బెంది శ్రీనివాస్‌రెడ్డి, కొందూటి నరేందర్, సిద్దెలకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంజయ్యయాదవ్ నామినేషన్ దాఖలు

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఐదోరోజు నామినేషన్ దాఖలు ప్రారంభమైంది. మంగళవారం బీఆర్ఎస్ అభ్యర్థి అంజయ్యయాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 11:45 గంటలకు నామినేషన్ పత్రాలు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటమాధవరావుకు అందజేశారు. ఆయనతో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ బెందిశ్రీనివాస్‌రెడ్డి, న్యాయవాది కంచిరాజగోపాల్, సిద్దకుమార్‌లు బీఆర్ఎస్ అభ్యర్థి అంజయ్యయాదవ్ పేరును ప్రతిపాదించారు.

గట్టుపల్లి అంజన్న ఆశీస్సులతో..

ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ నామినేషన్ దాఖలు రోజున తన ఇష్టదైవాన్ని దర్శించుకున్నారు. ప్రతీసారి మాదిరిగానే ఈ సారి కూడా ఆయన మహేశ్వరం పరిధిలోని గట్టుపల్లి వీరాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల ఆశీర్వచనాలను తీసుకున్నారు. నామినేషన్ వేస్తున్న సందర్భంగా ఆయన కుమారుడు, బీఆర్ఎస్ యువనేత మురళీకృష్ణయాదవ్ రామేశ్వరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామలింగేశ్వరస్వామికి అభిషేకం చేశారు. రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు అంజయ్యయాదవ్‌పై ఉండాలని ఆయన ప్రార్థించారని చెప్పారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న గౌతమ్‌కుమార్

మొయినాబాద్: ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాలను మంగళవారం ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్‌కుమార్ పరిశీలించారు. సురంగల్, శ్రీరాంనగర్, వెంకటాపూర్, చాకలిగూడ, కేతిరెడ్డిపల్లి, ఎత్‌బార్‌పల్లి, నక్కలపల్లి, తోలుకట్ట, అప్పారెడ్డిగూడ, సజ్జన్‌పల్లి, కనకమామిడి, హిమాయత్‌నగర్ తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలుగా ఉన్న పాఠశాలల్లో గదుల నిర్వహణ, పోలింగ్‌స్టేషన్ నెంబరింగ్, మంచినీరు, విద్యుత్ సౌకర్యం, ర్యాంపులు, టాయిలెట్స్, ఫర్నిచర్ తదితర పనులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఆర్ఐ చంద్రమోహన్, జూనియర్ అసిస్టెంట్ భాస్కర్, సూపర్‌వైజర్లు, బీఎల్‌ఓలు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

మద్యం తరలింపుపై ప్రత్యేక నిఘా

సరూర్‌నగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవీందర్‌రావు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్‌రావు

షాద్‌నగర్‌రూరల్: ఎన్నికల నేపథ్యంలో సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేర మద్యం తరలింపుపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు సరూర్‌నగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవీందర్‌రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవీందర్‌రావు మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటినుంచి పోలీసులు, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా దాడులను నిర్వహిస్తున్నారన్నారు. షాద్‌నగర్ సమీపంలోని రాయికల్ టోల్‌ప్లాజావద్ద ప్రతిరోజు ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల్లో మద్యం ప్రభావితం చేస్తుందనే ఆలోచనతో ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకు మద్యం తరలింపుపై దాడులు పెంచామన్నారు. అనధికారికంగా నిర్వహిస్తున్న బెల్టు షాపులు, కల్లు దుకాణాలపై దాడులు నిర్వహిస్తున్నామని చెప్పారు. నిబంధనలను పాటించని దుకాణాలను సీజ్ చేస్తున్నామన్నారు. ప్రతిరోజు రెండు బృందాలు మద్యంపై తనిఖీలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ బృందం అక్రమ మద్యంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిందని చెప్పారు. మద్యం నిల్వలు, అక్రమ మద్యం తరలింపుపై ఎలాంటి ఫిర్యాదు వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఇటీవల కాలంలో దాదాపు 24.97లక్షల లీటర్ల మద్యం పట్టుకున్నట్లు పేర్కొన్నారు. కర్ణాటకనుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్న డిఫెన్స్ లిక్కర్‌ను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. పట్టణంలో అవకతవకలకు పాల్పడుతున్న వైన్స్ షాపులపై కేసులను నమోదు చేస్తున్నామన్నారు. ఎక్సైజ్ కార్యాలయంలో ప్రత్యేక ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రజలు స్వతహాగా 1800452523 నంబర్‌కు ఫిర్యాదు చేయొచ్చన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ హన్మంత్‌రావు, సీఐ అంజనీకుమార్, ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు ఖాయం

- ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్
- మొయినాబాద్‌లో ఘన స్వాగతం పలికిన నేతలు, కార్యకర్తలు



చేవెళ్ల: మాట్లాడుతున్న భీంభరత్

చేవెళ్ల: చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ గెలుపు ఖాయమని కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీంభరత్ అన్నారు. పార్టీ బీఫామ్‌ను అందుకున్న ఆయన మంగళవారం సాయంత్రం చేవెళ్ల చేరుకొని మహనీయుల విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ బీఫామ్‌ను అధిష్టానం తనకు కేటాయించిందని ఇక తన గెలుపు కూడా లాంచనమేనని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్షాలు, గిట్టని వారు తనకు బీఫామ్ రాకుండా అడ్డుకునేందుకు ఎన్నో కుట్రలు చేశారన్నారు. తనపై కేసులు ఉన్నాయనే తప్పుడు ఫిర్యాదులను ప్రచారం చేసి టికెట్ రాకుండా అడ్డుకోవడానికి అనేక విధాలుగా యత్నించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో తను గెలిచేతీరుతానని ధీమాగా ఉన్నారు. కార్యకర్తలందరూ కాంగ్రెస్ గెలుపుకోసం కష్టపడి పనిచేయాలని ఆయన కోరారు. ప్రస్తుతం తనపై ఐదు కేసులు ఉన్నాయని అవీ కోర్టుల్లో నడుస్తున్నాయని చెప్పారు. అవన్నీ కూడా తనకోసం చేసినవి కాదని ప్రజల కోసం చేసినవాటికి సంబంధించినవేనని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో నియోజకవర్గం నాయకులు సత్యనారాయణరెడ్డి, పి. వెంకటస్వామి, డీవీఆర్, ప్రతాప్‌రెడ్డి, ఆగిరెడ్డి, వీరేందర్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మధుసూదన్‌గుప్తా, వీరభద్రస్వామి, సురేందర్ రెడ్డి, శైలజ, సమత, సరిత, పి. ప్రభాకర్, రాములు, వెంకటేశ్‌బాబు, మల్లారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జర్నలిస్ట్ మృతికి నివాళి..

చేవెళ్లలో కాంగ్రెస్ కార్యాలయంలో పామెన భీంభరత్ ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన జర్నలిస్ట్ అంబయ్యచారి చిత్రపటానికి నివాళులర్పించి మౌనం పాటించారు. టీవీ 5 రిపోర్టర్ అంబయ్యచారి మృతి బాధాకరమని సంతాపం ప్రకటించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి పార్టీ తరుపున వారి కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు.

మొయినాబాద్‌లో..

మొయినాబాద్: చేవెళ్లలో కాంగ్రెస్‌దే విజయమని ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్ అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో బీఫాం అందుకున్న చేవెళ్ల అభ్యర్థి భీంభరత్‌కు మొయినాబాద్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడిస్తారన్నారు. చేవెళ్లలోనూ తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాణయ్య, పీఏసీఎస్ చైర్మన్‌లు చంద్రారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ రాంరెడ్డి, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, కేబుల్ రాజు, కుమ్మరి రమేశ్, మహేందర్ ముదిరాజ్, మహేశ్వర్‌రెడ్డి, పెంటారెడ్డి, అఫ్సర్, గడ్డం, వెంకట్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సత్యనారాయణ, విజయరాజు, బాలకృష్ణ మాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సర్కార్‌కు చరమగీతం పాడండి



షాబాద్: ఆత్మగౌరవ సభకు వెళ్తున్న క్యామ నారాయణ

బీజేపీ నాయకుడు క్యామ నారాయణ

షాబాద్: కేసీఆర్ సర్కార్‌కు ప్రజలు ఎన్నిల్లో చరమగీతం పాడాలని బీజేపీ సీనియర్ నాయకుడు క్యామ నారాయణ పేర్కొన్నారు. మంగళవారం షాబాద్ మండలం నుంచి ఎల్‌బీ స్టేడియంలో జరిగిన బీసీల ఆత్మగౌరవ సభకు అధిక సంఖ్యలో ప్రజలు తరలి వెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని ప్రజల ఆకాంక్షలను విరుద్ధంగా నిరంకుశ, నియంత, అవినీతి పాలన సాగిస్తున్న కేసీఆర్ సర్కార్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కిరణ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీధర్‌రెడ్డి, బీజేవైఎం స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, రవీందర్‌రెడ్డి, మాణెయ్య, మహేశ్, కూతరు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌లో..

మొయినాబాద్: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంజర్ల ప్రకాశ్, కౌన్సిల్ మెంబర్ నస్‌వెల్లి ప్రభాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు గున్నాల గోపాల్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, పద్మనాభం, వెంకటేశ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రాజమల్లేశ్, సురంగల్‌కు చెందిన సీతారాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, గౌతంరెడ్డి, పాశం శేఖర్ యాదవ్, శేఖర్, శ్రీకాంత్, భూషన్‌గౌడ్, శ్రీశైలం, మధుగౌడ్, ప్రశాంత్‌గౌడ్, మహేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలు, మేకలకు వ్యాధి నిరోధక టీకాలు

మండల పశువైద్య అధికారి శ్రీలతరెడ్డి



నక్కలపల్లిలో టీకాలు వేస్తున్న అధికారి శ్రీలతరెడ్డి

మొయినాబాద్‌రూరల్: నక్కలపల్లి, ఎత్‌మార్‌పల్లి గ్రామాల్లో 2వేల మేకలు, గొర్రెలకు మంగళవారం టీపీఆర్ టీకాలు వేసినట్లు మండల పశువైద్య అధికారి శ్రీలతరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేకలు, గొర్రెల రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అధికారుల సూచనలు, సలహాలు పాటించాలని తెలిపారు. అదే విధంగా మేకలు, గొర్రెల రైతులు వాటి పోషణ అభివృద్ధిలో కృషి చేయాలని సూచించారు. ఆయా గ్రామాల రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

చేవెళ్ల రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తా

- టికెట్ ఆశించి భంగపడిన సున్నపు వసంతం
- నేడు నామినేషన్ వేయనున్నట్లు ప్రకటన



మాట్లాడుతున్న కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి సున్నపు వసంతం

చేవెళ్ల: చేవెళ్ల అసెంబ్లీ నుంచి కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు టికెట్ ఆశించి భంగపడిన అభ్యర్థి సున్నపు వసంతం ప్రకటించారు. మంగళవారం సాయంత్రం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతం కోసం ఐదు సంవత్సరాల నుంచి ఎంతో కష్టపడి పనిచేశానని చెప్పారు. అధిష్ఠానం తన సేవలను గుర్తించకపోవటం బాధాకరమన్నారు. అన్ని సర్వేలు కూడా తనకు అనుకులంగా ఉన్నా టికెట్ రాకపోవటంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో తనకంటూ ఒక గుర్తింపు తీసుకురావడంతో పాటు పార్టీని బలోపేతం చేశానన్నారు. ప్రజల్లో గుర్తింపు లేని, క్యాడర్ లేని వ్యక్తిని ఎంపిక చేశారని తప్పుబట్టారు. కనీసం టికెట్ ఎంపిక చేసే విషయంలో ఆశావహులుగా ఉన్న తమతో సంప్రదింపులు చేయకుండానే అభ్యర్థిని ఎంపిక చేయటం సరైనది కాదన్నారు. పార్టీనే నమ్ముకొని తమ భవిష్యత్‌ను ఫణంగా పెట్టి పనిచేసినట్లు తెలిపారు. పార్టీలో తనను నమ్మిన కార్యకర్తలు, శ్రేయోభిలాషుల కోసం తాను ఎమ్మెల్యే బరిలో ఉంటున్నట్లు చెప్పారు. కాంగ్రెస్‌ని వీడనని రెబల్ అభ్యర్థిగానే పోటీలో ఉంటానని పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు చేవెళ్లలో ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నట్లు ప్రకటించారు. ఈ నామినేషన్ ప్రక్రియలో నా శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

ఎస్సీ వర్గీకరణతోనే సముచిత న్యాయం

ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి సురేశ్

కేశంపేట: వర్గీకరణతోనే ఎస్సీలకు న్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార సురేశ్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్‌లో 11న నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతం చేయాలని ఆయన కోరారు. కొత్తపేట గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విశ్వరూప మహాసభ వాల్ పోస్టర్‌ను విద్యార్థులతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేశ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ చేపట్టకుండా తమ అభివృద్ధిని అడ్డుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిర్రశ్రీను పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న గ్యార సురేశ్

ఎల్మినేడులో ధాన్యం కొనుగోలు కేంద్రం

ఇబ్రహీంపట్నం రూరల్: దళారులకు ధాన్యం అమ్మి మోసపోవొద్దని ఎంపీ పటేల్‌గూడ పీఏసీఎస్ చైర్మన్ మంచిరెడ్డి మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎల్మినేడులో డీఎస్‌ఓ రాథోడ్, డీఎం విజయలక్ష్మీతో కలిసి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి రఘు, పాలకవర్గం సభ్యులు యాదయ్య, బాల్‌రెడ్డి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.